# దాసుని నాయకత్వం

తన సంఘాన్ని నడిపించడానికి క్రీస్తు కావాలని కోరే నాయకత్వం "దాసుని నాయకత్వం" ప్రభువైన యేసు తనయొద్దకు పిలిచి చెప్పిన సంగతి మత్తయి 20:25-28 స్థిరపరచుతోంది,

> గనుక యేసు తనయొద్దకు వారిని పిలిచి - అన్యజనులలో అధికారులు వారి మీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండకూడదు; మీలో ఎవడు గొప్పవాడైయుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడైయుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. ఆలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకు అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను (NRSV).

"దాసుని నాయకత్వాన్ని" మనం పరిశీలించుదాం.

"దాసుడు", "నాయకుడు" అనేవి రెండును వ్యతిరేకపదాలుగా కన్పిస్తాయి. సంఘ *నాయకుడు దాసుడైయుండుట, లేక సేవ చేస్తూ నడిపించడం సంఘ నాయకునికి సాధ్యమా?* దైనిక జీవితంనుండి ఈ క్రింది ఉదాహరణలను ఆలోచించుము:

*సేవ చేస్తూ తల్లిదండ్రులు బిడ్డలను నడిపిస్తారు.* ప్రేమతో కూడిన కుటుంబంలో క్రొత్తగా జన్మించిన కుమార్తెను గూర్చి ఆలోచించు. ఆ బిడ్డ ప్రత్యక్షమవ్వగానే, ఆ దంపతులకు సర్వం మార్పుచెందినట్టుంటుంది. వారి దిన చర్యల్లో మార్పు వస్తుంది; ప్రాధాన్యతలు క్రొత్తవౌతాయి, క్రొత్త యింటరెస్ట్‌లు కలుగుతాయి; తమ డబ్బు ఖర్చు చేయడంలో క్రొత్త మార్గాలేర్పడతాయి. ఆ శిశువు ఏడ్చినప్పుడు, తల్లిదండ్రులు శ్రద్ధతో నిలవడం మాత్రమేగాక, ఏదైనా తప్పు జరిగిందేమో చూడ వెళ్లతారు. వ్యక్తపరచబడిన అత్యల్పమైన అవసరత సహితం తల్లిదండ్రుల చేత ఆ శిశువుకు తీర్చబడుతుంది. ఆ గృహానికి ఇన్ చార్జి ఎవరు? వాస్తవంగా తల్లిదండ్రులే ఆ గృహానికి ఇన్ చార్జి. క్రైస్తవ గృహంలో, తల్లిదండ్రులకు లోబడవలసిందిగా బిడ్డలు నేర్పించబడాలి. ఇంకో జవాబు కూడా సాధ్యమే: ఒక విధంగా, ఆ శిశువు ఇన్‌చార్జిగా ఉంది. తల్లిదండ్రుల ప్రపంచం ఆ బిడ్డచుట్టు తిరుగుతూ ఉంటుంది. స్కూలుకు వెళ్లేవరకు అది అలా కొనసాగుతుంది, చివరికి కాలేజికి కూడా వెళ్లింది. ఈ కాలమంతటిలో తల్లిదండ్రులు బిడ్డను

నడిపించారు; అయితే బిడ్డకు సేవ చేయడం ద్వారా వారామెను నడిపించారు.

*తమ భార్యలకు సేవ చేయడం ద్వారా భర్తలు వారిని నడిపిస్తారు.* క్రైస్తవ గృహములో, భర్త "ఇన్ చార్జ్" అయ్యుంటాడు. కనీసం, భర్త భార్యకు శిరస్సైయుంటాడు, భార్యభర్తకు లోబడియుంటుంది (ఎఫెసీ. 5:22-24). ఒక మంచి క్రైస్తవ భర్తకు నాయకత్వంలో యిమిడియున్నదేమి? అతడు కాలక్రమ పట్టీలను, ఏర్పాటుచేసి, తీర్మానాలను చేస్తూ, తన సొంత లాభం కొరకు యింటిని నడిపిస్తాడా? అతడు భార్యకు శిరస్సై యున్నాడని తెలిపిన లేఖనమే, క్రీస్తు సంఘమును ప్రేమించినట్టున్నూ, తన భార్యను ప్రేమింపవలెనని తెలిపింది (ఎఫెసీ. 5:25, 28, 33). తన కోర్కెలు తన అవసరతలు ఎంత ప్రాముఖ్యంగా తాను ఆలోచిస్తూ ఉంటాడో, యింటిని నడిపించేటప్పుడు, ఆమె కోర్కెలనుకూడా కనీసం అంత ప్రాముఖ్యంగా అతడు ఆలోచించాలి. నిజముగా, క్రీస్తుయొక్క మాదిరి తన మేలుకంటే ముందు ఆమె మేలును ఉంచవలెనని తెలుపుతుంది. తన భార్యను అది ఎలా తాకుతుంది అని ఆలోచింపకుండ క్రైస్తవ భర్త ఏ నిర్ణయాన్ని తీసికోడు. అతడు తన భార్యను ఎలా నడిపిస్తాడు? సేవ చేయుటచేత అతడు నడిపిస్తాడు!

*మంచి వ్యాపారస్థుడు తన పనివారికి సేవచేయడం వలన నడిపిస్తాడు.* పని చేసే స్థలంలో, "మీకు ఏది శ్రేష్ఠమైనదో దానిని చేస్తాను" అని అంటే, యజమానునికి తన పనివారు తమ శ్రేష్ఠమైనదాన్ని చేసే వీలుంటుంది. వాస్తవంగా, నాయకులు సేవ చేసినట్లయితే, ఎవరికి వారు సేవ చేస్తారో వారే తమకు యిష్టపూర్వకంగా సేవ చేస్తూ, వారి నాయకత్వాన్ని వెంబడిస్తారు.

## (ప్రభువైన) యేసు "సేవకుని నాయకత్వాన్ని" కోరుతున్నారా?

నాయకత్వాన్ని గూర్చి ప్రభువైనయేసు ఏమి బోధించారు? రాజ్యములో ఎవరు గొప్పవారని తమలోతాము చర్చించుకొన్న కనీసం ముమ్మారు, ప్రభువైన యేసు తన శిష్యులకు యిచ్చిన బదులులో సమాధానం సూచింపబడింది. ప్రశ్న ఎదురు చూడబడవలసినదే. నాయకత్వం కొరకు సిద్ధపరచబడుతున్న సంగతి ఆ పన్నిద్దరికి తెలుసు, అందువలన, వారిలో గొప్పవాడెవరో అని వారు ఆశ్చర్యపడడం సహజమే.

### మత్తయి 18:1-4

మొదటి సంఘటన మత్తయి 18:1-4; మార్కు 9:33-37; లూకా 9:46-48)లో దాఖలు చేయబడింది. "ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి, 'పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడని?" అడుగగా (1 వ.) వారి ఎదుట ఒక చిన్నబిడ్డను నిలిపి ప్రభువైన యేసు వారికి యిలా బదులిచ్చారు, "మీరు మార్పు నొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (2, 3 వచ.). తరువాత ఆయన యిలా అన్నారు, "కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు." (4 వ.) గొప్పవారై ఉండగోరినందుకు ప్రభువు తన శిష్యులను గద్దించలేదు. కాని, నిజమైన గొప్పతనానికి మార్గమేదో దానిని ఆయన వారికి చూపారు: తగ్గించుకొను మార్గం. పరలోక రాజ్యములో వారు నిజంగా గొప్పవారు కాగోరితే, వారు

తమ్మును తాము తగ్గించుకొనవలసి యుంది.

తగ్గింపు అనేది దీనత్వపు పాత్రను (చిన్నబిడ్డయొక్క పాత్రవలె) అంగీకరించడానికి యిష్టపడాలి. దీనికి పైగా, ఫిలిప్పీ. 2:3-8లోని, ప్రభువైన యేసు యొక్క మాదిరిని వినియోగించితే, తన కంటే యితరులు శ్రేష్ఠులని గౌరవించడం, ఉన్న ఆధిక్యతలను వదలి, దాసుడు లేక బానిస అవ్వడం, విధేయత చూపడంతో, తగ్గించుకొనడం కూడియుంది.

## మత్తయి 20:20-28

రెండవ సంఘటన మత్తయి 20:20-28లో కన్పిస్తుంది (మార్కు 10:35-45తో పోల్చి చూడు). సంభవాల క్రమాన్ని గమనించు. యాకోబు యోహానుల తల్లి తన బిడ్డలకు ప్రత్యేకమైన స్థానాలు కావాలని కోరింది. (20, 21 వచ.) ఆలాటి ఆధిక్యత నివ్వడం తన స్వాధీనంలో లేదని ప్రభువైనయేసు అన్నారు (22, 23 వచ.). ఆ యిరువురి మీద తక్కిన శిష్యులు మండిపడ్డారు (24 వ.) అప్పుడు ప్రభువైన యేసు మాటలు బలంగా వచ్చాయి. "... *మీలో అలాగుండ కూడదు*" (25-28 వచ.; నొక్కి పలికింది నాది).

ప్రభువైన యేసు యాకోబు యోహానులతోనే ఈ మాటలు పలుకలేదు. అవి వారందరికి ఉద్దేశింపబడ్డాయి. మిగిలిన పదిమంది భావన కేవలం సేవచేయడమే అయ్యున్నట్టయితే, యాకోబు యోహానులు ఆయన కుడి ఎడమలను కూర్చుంటేమాత్రం ఏమయ్యింది? మనం చేయగలిగిన మేలును చేయడంలో ఆశ కలిగినవారమైతే, ఎవరు ఇన్‌చార్జ్ ఉన్నా, ఎవరికి ఘనత కలిగినా వ్యత్యాసమేముంటుంది? యాకోబు యోహానులు ఎలాగో అలాగే వారు కూడా గౌరవ పదమైన స్థానాలు కోరుతున్నట్టు వారు తమ కోపోద్రేకం వలన రుజువు చేశారు.

మత్తయి 20:25-28లోని తన జవాబువలన ప్రభువైనయేసు ఏ పాఠాలు బోధించారు?

(1) *పరలోక రాజ్యము ఈ లోక రాజ్యాలకంటే భిన్నమైనది.* లోకంలో జనులు అంతస్థుల కొరకు పోరాడుతూ ఉంటారు, పై స్థానం కొరకు ప్రాకులాడుతూ ఉంటారు, మహిమ, ఘనత, ప్రజలను యినుప దండముతో ఏలుబడిచేయడం, వారి సాధనలను గుర్తించనప్పుడు చిన్నబోవడం జరుగుతూ ఉంటుంది. అయితే, దేవుని రాజ్యములో, మరోవైపు, "మీలో అలాగుండ కూడదు." ఆ వర్తమానం మన మనస్సుల్లోనికి, హృదయాల్లోనికి దూరినట్టయితే, మన నాయకత్వపు సమస్యలలో చాలవరకు అంతరించిపోతాయి!

(2) *దేవుని రాజ్యములో, గొప్పతనానికి మార్గము సేవ చేస్తూ వెళ్లడమే.* గొప్పతనం కొరకైన కోర్కె గద్దింపబడలేదు; దానికి కేవలం మరో మార్గం చూపబడింది. నీవు ఎలా గొప్పవాడవు కాగలవు? ఎంతమందికి నీవు సేవ చేయగలవో, నీవు ఎంత ఎక్కువగా సేవ చేయగలవో, ఎంతబాగుగా నీవు సేవ చేయగలవో చూడు, బానిసవుగా మారడం! (సేవచేయడమంటే -పరిచర్య లేక పరిచారము చేయుట అని భావం!)

(3) *ప్రభువైన యేసుయొక్క మాదిరి తన శిష్యులను నడిపించాలి.* ఆయన పరిచర్య చేయించుకొనుటకు రాలేదుగాని, పరిచర్య చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను (మత్తయి 20:28; మార్కు 10:45). "మనలను మనమే సంతోషపరచుకొనక" మన పొరుగువానిని సంతోషపరచవలెను. "క్రీస్తు

కూడా తన్ను తాను సంతోషపరచుకొనలేదు" (రోమా 15:1-3). అన్న పౌలు మాటలు ప్రభువుయొక్క పరిచర్య జీవితాన్ని గ్రహించడానికి సహాయపడతాయి. "ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయె" ననియు (2 కొరింథీ. 8:9). మరియు సంఘమును ప్రేమించి దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెననియు (ఎఫెసీ. 5:25) పౌలు అన్నాడు. ఈ విధంగా క్రీస్తు దాసుని నాయకత్వానికి గొప్ప మాదిరిని ఉంచారు. ప్రభువు సంఘాన్ని నడిపించే ఎవడైనా పరిచర్య చేయించుకొనడానికి కాక, పరిచర్య చేయడానికి అనుకూలమైన మార్గాల కొరకు వెదకుతూ ఉండాలి. తనకు కాకుండ, యితరులను సంతోషపెట్టజూచుట చేతను, క్రీస్తువలె ఎక్కువగా ఉండగలడు; తాను నష్టపోయినా యితరులను బాగు చేయుటచేతను, అవసరమైతే వారి కొరకు చనిపోవునంతగా యితరులను ప్రేమించుట చేతను అతడు క్రీస్తువలే ఎక్కువగా మారగలడు.

### యోహాను 13:1-17; లూకా 22:24-30

మూడవ సంఘటన ప్రభువైన యేసు అప్పగింపబడిన రాత్రి వచ్చింది. కడ రాత్రి భోజన సమయంలో ప్రభువు బల్లయొద్దనుండి లేచి, తువ్వాలు నడుమునకు కట్టుకొని, ఎలా ఆయన తన శిష్యుల పాదాలు కడిగారో యోహాను వివరించాడు (యోహాను 13:1-17) ఎందుకు? ప్రభువు యొక్క కార్యాలకు లూకా 22:24-27 సందర్భాన్నిస్తుంది.

> తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారిలో పుట్టగా ఆయన వారితో ఇట్లనెను, "అన్యజనులలో రాజులు వారి మీద ప్రభుత్వము చేయుదురు: వారిమీద అధికారము చేయువారు ఉపకారులనబడుదురు. మీరైతే ఆలాగు ఉండరాదు; మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకునివలెను ఉండవలెను. గొప్పవాడెవడు? భోజన పంక్తిని కూర్చుండువాడా పరిచర్య చేయువాడా? పంక్తిని కూర్చుండువాడే గదా? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయువానివలెను ఉన్నాను."

ప్రభువైన యేసు వారి పాదములు కడిగినప్పుడు, వారిమధ్య "పరిచర్య చేయువానివలె" ఉన్నారు.

ఆయన అప్పగింపబడిన రాత్రి సహితం, ఆయన మరణానికి కొంచెము ముందుగా – ప్రభువు యింతకు మునుపే ఆ విషయాన్ని గూర్చి వివరించినా – ఆయన శిష్యులు యింకా అదే ప్రశ్నను గూర్చి వాదిస్తున్నారు! వారు గ్రహించినట్టు కన్పించలేదు! ఇంతకు ముందు ఆయన ఏ బదులిచ్చారో దాదాపు యిప్పుడు కూడా అలాటి బదులిచ్చినట్టు లూకా అంటున్నాడు. అయినా, యోహాను సమచారాన్నిబట్టి, ప్రభువైనయేసు అంతకంటే ఎక్కువ జరిగించారు. ఆయన వారి పాదములు కడిగి యిలా అన్నారు:

> నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని. దాసుడు తన యజమానునికంటె గొప్పవాడు కాడు, పంపబడినవాడు తన్ను పంపినవానికంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు (యోహాను 13:15-17).

దేవుని రాజ్యములో గొప్పవాడుగా గుర్తింపబడడానికి చింతించేదానికంటే, బహుహీనమైన పనిని చేయతగ్గించుకొనడానికి, ఊహించగలిగినంత మురికి పని చేయడానికి, గ్రహించలేని జనుల పక్షంగాను లేక లక్ష్యపెట్టనివారి పక్షంగాను, లేక వ్యతిరేకించేవారి పక్షంగా సహితం దాని జరిగించడానికిని యిష్టపడియుండాలని ఆయన వారికి చూపారు.

ఈ మూడు సందర్భాలలోను వారిలో ఎవరు గొప్పవాడు అనే ప్రశ్నను తన శిష్యులు చర్చించుకొనే సమయంలో ఆయన వారిని పట్టుకొని, వారు పరిచర్య చేసే నాయకులైయుండాలని ప్రభువు వారికి బోధించారు. ప్రభువైన యేసు యొక్క అధికారంతో, దైవ ప్రేరేపణవలన మాట్లాడగలిగిన వారే పరిచర్యచేసే నాయకులై యుండవలసినట్లయితే, నేటి సంఘ నాయకులనుండి ఆయన అదే కోరరా?

## "దాసుని నాయకత్వానికి" కావలసిందేమీ?

గనుక, సంఘ నాయకులు "పరిచర్యచేయు నాయకులై" యుండాలి. పరిచర్యచేయు నాయకులనుండి కోరబడుతున్నదేమీ?[1]

### పరిచారకులుగా తమ్మును తాము చూచుకొనడం

మొదటిగా, స్థానిక సంఘ నాయకులు స్థానిక సంఘ పరిచారకులుగా తమ్మును తాము చూసుకోవలసిందిగా సేవకుని నాయకత్వం కోరుతుంది. ఉదాహరణకు, పెద్దలు గౌరవ పదమైన స్థానాన్ని ఆక్రమించినట్టున్నూ; సభ్యులు వారి సేవ చేయాలన్నట్టున్నూ తలంచే అవకాశముంది. వారు పరిచర్య చేసే నాయకులై యున్నట్లయితే, తమ పని గౌరవం కావాలని కోరడమో, పొగడబడాలని కోరడమో, పరిచర్య చేయించుకోవాలను కొనడమో ఎదురు చూడరు. దానికి బదులు, స్థానిక సంఘంలో ఉండి, సభ్యులు మేలైన పరిచర్య చేసేవారుగా మార్చబడేలా, వారే పరిచర్య చేస్తూ, సంఘాన్ని బలపరచుతూ ఉంటారు. (ఎఫెసీ. 4:11, 12 చూడు.) వారి స్థితిని డైరక్టు చేయడానికి, లేక ఆజ్ఞలు జారీచేయడానికి అవకాశంగా చూచుకొనక, ఆత్మ సంబంధంగా అతడు లేక ఆమె "ఏమి చేయగలుగుతుందో" ఆ పరిస్థితికి ప్రతి క్రైస్తవునికి ఎదిగేలాగునను, పరలోకానికి చేరేటట్టును వారు సహాయపడతారు. ప్రజలతో వారి సంధింపు "ఇక్కడ నీ కొరకు నా ఆజ్ఞలున్నవి" అన్నట్టు కాక, "నేను నీకు ఎలా సహాయపడగలను?" అన్నట్టు ఉండాలి.

### గుంపుతో తన్ను ఒకనిగా ఎంచుకొనడం

రెండవది, పరిచర్య చేసే నిజమైన నాయకులు తాము నడిపించే గుంపుకు తమ్ముతాము "నేను/వారు" అనే స్వభావంతో దూరం చేసికోరు: "నేను మంచివాడను; వారు చెడ్డవారు; నేను సమర్పణతో కూడినవాడను వారు నులువెచ్చనివారు; నాకు బైబిలు తెలుసు, "వారు" ఏమీ ఎరుగరు అనుకోరు సరిగదా, వారు ఆ గుంపులో ఒక భాగంగా తమ్మును తాము ఎంచుకుంటారు. "ఏమి చేయాలో మీరు అది చేయడంలేదని" వారు అనడానికి యిష్టపడక, "మేము ఏది చేయాలో అదే చేస్తున్నాం" అని అంటారు. ఈ విషయంలో ఎజ్రా మంచి

మాదిరిని నిలిపాడు. యూదులు కనాను స్త్రీలను వివాహము చేసికొని, దేవుని ఆజ్ఞకు అవిధేయులైయున్నట్టు అతడు కనుగొన్నప్పుడు, ఎజ్రాయొక్క ప్రతిచర్య యిక్కడ చూపబడింది:

> నేను ఈ సంగతి విని నా వస్త్రమును పై దుప్పటిని చింపుకొని, నా తల వెంట్రుకలను నా గడ్డపు వెంట్రుకలను పెరికి వేసికొని విభ్రాంతి పడి కూర్చుంటిని....
>
> సాయంత్రపు అర్పణ వేళను శ్రమ తీరగా నేను లేచి, నా వస్త్రమును పై దుప్పటిని చింపుకొనిన (రీతిని) మోకాళ్లమీద పడి, నా దేవుడైన యెహోవా తట్టు చేతులెత్తి – నా దేవా నా దేవా, నా ముఖము నీ వైపు ఎత్తికొనుటకు సిగ్గుపడి ఖిన్నుడనైయున్నాను. మా దోషములు మా తలలకు పైగా హెచ్చియున్నవి, "మా అపరాధము ఆకాశమంత యెత్తుగా పెరిగియున్నది. మా పితరుల దినములు మొదలుకొని నేటివరకు మేము మిక్కిలి అపరాధులము:..." (ఎజ్రా 9:3–7).

ఆ దేశపు స్త్రీలతో ఎజ్రా వివాహం చేసికొన్నాడన్న ఏ సూచన లేనప్పటికిని, ఆ దోషము తనదే యన్నట్టు అతడు పలికాడు. ఇశ్రాయేలీయుల సమాజంలోని మనస్సాక్షి ఆ ప్రతిచర్యకు భాగమైయున్నట్టు వివరించబడినా, తాను నడిపించిన జనులతో తన్ను ఒకనిగా ఎజ్రా ఎంచుకొన్నాడన్నది విదితమైయుంది. పరిచర్యచేసే నాయకులుగా ఉండడానికి, వారు నడిపిస్తున్న జనులతో సంఘ నాయకులు ఏకంగా ఎంచుకోవాలి.

## ఇతరులను ముందుగా ఉంచడం

మూడవది, తమ క్షేమంకంటే సభ్యులయొక్క క్షేమాన్నే సంఘ నాయకులు ముందుగా ఉంచాలి. వారు తమ్మును తాము సంతోషపరచుకొనక, ప్రభువువలె వారు యితరులను సంతోషపరచ చూడాలి (రోమా15:1–3). "కాగా బలవంతులమైన మనము, మనలను మనమే సంతోషపరచుకొనక, బలహీనుల దౌర్బల్యములను భరించుటకు బద్ధులమైయున్నాము. తన పొరుగు వానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను...."

అరణ్యములో ఇశ్రాయేలీయులు పాపము చేయగా, వారిని సంహరించి తనను ఒక గొప్ప జనముగా చేయుదునని దేవుడు సెలవిచ్చినప్పుడు, వారి పక్షంగా దేవునికి మోషే యిలా మనవి చేస్తూ, నాయకులైనవారికి మోషే ఒక మాదిరిని ఉంచిపోయాడు: "అయ్యో, యీ ప్రజలు గొప్ప పాపము చేసిరి;... నీవు వారి పాపమును ఒకవేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో నుండి నా పేరు తుడిచివేయుమని బతిమాలుకొను చున్నానన్నెను" (నిర్గమ. 32:31, 32). వారి దోషాన్ని తన మీద మోపుకొనడం మోషేకు అసాధ్యం; "అందుకు యెహోవా యెవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములో నుండి తుడిచి వేయుదును" అని చెప్పారు (నిర్గమ. 32:33). కానపట్టీకి, తన వ్యక్తిగతమైన ఆలోచనలకంటే, తానెవరిని నడిపిస్తున్నాడో వారి క్షేమము తనకు ప్రధానమైనట్టు మోషే చూపాడు (రోమా 9:2–3లతో పోల్చిచూడు).

పరిచర్యచేసే నాయకుల నిర్ణయాలు నాయకుల కోర్కెలమీద గాని, లేక నాయకులకు ఏది ప్రయోజనమై యుంటుందో అనేదాని మీదగాని కాక, మందకు ఏది మేలైనది అనేదానిమీద

ఆధారపడియుంటాయి. వారు చెప్పేదిగాని, చేసేదిగాని, నిర్ణయించేదిగాని ప్రతిదీ సంఘం యొక్క క్షేమాభివృద్ధికి గురిపెట్టబడినదై యుంటుంది. ఉదాహరణకు, ఆదివారం ఉదయం 10 గంటలకు ఆరంభంకావాలని పెద్దలు కోరేదైయుండి, సంఘంలోని దాదాపు మిగిలిన సభ్యులందరు ఉదయం 9 గంటలకే కావాలన్నట్టయితే, వారు ఆ సమయాన్ని కోరుకొనక పోయినా, పరిచారకులైన నాయకులు 9 గంటలకే తమ సమ్మతిని చూపుతారు.

## పరిచర్య చేయడంలో వ్యయపరచుకొనే ప్రయాస

నాల్గవది, సంఘ నాయకులు సమయాన్ని, ప్రయాసలను పనిలో గడపాలి: అది పని. సేవకుని యొక్క పాత్ర *పనిచేయడమే*. అలాగే, సంఘంలో పరిచర్యచేసే నాయకుల పాత్ర పనిచేయడం. "ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని అపేక్షించు చున్నాడను మాట నమ్మదగినది" అని పౌలు అన్నాడు (1 తిమోతి 3:1). "గొప్ప ప్రాముఖ్యతగల,' ' "గొప్ప గౌరవంగల," లేదా "చెప్పుకోదగినంత మహిమగల" స్థితిని పెద్ద ఆశిస్తున్నట్టు పౌలు చెప్పలేదు. పెద్దగా సేవచేయడం పనితో కూడింది.

వాస్తవానికి, పెద్దగా నియమింపబడినవాడు మహిమను కోరుతూ, సంఘానికి సేవచేసే కోర్కె అతనికి లేకపోయినప్పటికిని, పరిచర్య చేసే నాయకుని పాత్ర తప్పించుకోలేనిదై యున్నట్టు బహుశా అతడు కనుగొనవచ్చు. పెద్దయొక్క పాత్రను తనతో కొంచెం గౌరవము, ఎక్కువ పనిని కొనిపోతున్నట్టు అతడు కనుగొంటాడు. "సన్మానానికి" సంబంధించి నంతవరకు, స్థానిక సంఘం యొక్క పని సజావుగా సాగిపోతున్నట్టయితే, సువార్తికుడు ఘనపరచ బడుతున్నట్టునూ, పని సరిగా జరుగకపోతే పెద్దలు దానికి నిందింపబడుతున్నట్టునూ అతడు కనుగొంటాడు. మనుష్యుల వద్దనుండి ఘనత పొందే దానికంటే, తన పని గంటల తరబడి మీటింగులతో, ఆలస్యపు రాత్రులతో, భౌతికమైన పనితో, నిరాశబడిన సభ్యులతో, కొందరి గొణుగుడులనుతో, ఫలితం కన్పించని సందర్భనలతో, బలహీనులు, నమ్మకస్థులు కాని వారియెడల ఉండే అక్కరతో, జనులు మారడం లేదని నిరాశతో పెద్దయొక్క పని కూడియుంటుంది. *సంఘంలోని నాయకత్వం పరిచర్య (సేవను) కోరుతుంది!*

## ఇతరులతో సాధువుగా మసలు కొనడం

అయిదవది, నాయకులు సంఘం యెడల దయగాను సాధువులుగాను మసలుకోవాలి. ఇతరులకు సేవచేసే ఏ నాయకుడు కూడా అదే సమయంలో గర్వంగా, దయలేనివాడుగా నటింపవల్లపడదు. ఎవరికి పరిచర్య చేస్తున్నారో వారియెడల దయలేనట్టు ప్రవర్తించడానికి మారుగా, అపోస్తలుడైన పౌలు వద్దనుండి సంఘ నాయకులు ఒక పాఠాన్ని తీసికొనడం యుక్తమైయుంటుంది.

ప్రభువు సంఘంలోని స్థానిక సంఘాల మధ్య పౌలు గొప్ప నాయకుడైయున్నాడు. అంతేకాదు, వారికి ఆజ్ఞాపించే అధికారం తనకు కలదని అతడు చెప్పుకున్నాడు. అతడు వారిని ఎలా నడిపించాడు? అతడు సాధారణంగా ఆజ్ఞాపించేవాడా? వారితో అతడు కఠినంగా మసలుకున్నాడా అతని పత్రికను మనం చదివేటప్పుడు, అతని మాటలు సాధువుగా ఉన్నట్టు

ఓ పద్ధతిగా కన్పిస్తాయి. వ్రాయబడినవారి క్షేమంకొరకే అవి నిరంతరం ఉద్దేశింపబడ్డాయి. పనిలో ఉన్నప్పటికి, పరిచర్య చేసే మంచి నాయకుని యొక్క రూపచిత్రం కొరకు 1 థెస్స. 2:5–12 వద్ద చూడు:

> ... మీరెరిగియున్నట్టు, మేము ఇచ్చకపు మాటలనైనను, ధనాపేక్షను కప్పిపెట్టు వేషమునైనను ఎన్నడును వినియోగింపలేదు; ఇందుకు దేవుడే సాక్షి. మరియు క్రీస్తు యొక్క అపోస్తలులమై యున్నందున అధికారము చేయుటకు సమర్థులమైయున్నను, మీవలననే గాని యితరుల వలననే గాని, మనుష్యులవలన కలుగు ఘనతను మేము కోరలేదు. అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించినట్లుగా, మేము మీ మధ్య సాధువులమైయుంటిమి. మీరు మాకు బహు ప్రియులైయుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రముగాక మా ప్రాణములను కూడ మీకిచ్చుటకు సిద్ధపడియుంటిమి. అవును సహోదరులారా, మా ప్రయాసమును కష్టమును మీకు జ్ఞాపకమున్నది గదా. మేము మీలో ఎవనికైనను భారముగా ఉండకూడదని రాత్రింబగళ్లు కష్టముచేసి జీవనము చేయుచు మీకు దేవుని సువార్త ప్రకటించితిమి. మేము విశ్వాసులైన మీయెదుట ఎంత భక్తిగాను, నీతిగాను, అనింద్యముగాను ప్రవర్తించితిమో దానికి మీరు సాక్షులు, దేవుడు సాక్షి. తన రాజ్యమునకు మహిమకును మిమ్మును పిలుచుచున్న దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలెనని మేము మీలో ప్రతివానిని హెచ్చరించుచు, ధైర్యపరచుచు సాక్ష్యమిచ్చుచు, తండ్రి తన బిడ్డలయెడల నడుచుకొనురీతిగా మీలో ప్రతివానియెడల మేము నడుచుకొంటి మని మీకు తెలియును.

"స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించినట్లుగా" పరిచర్య చేసే నాయకులు యితరులతో సాధువులుగా మసలుకొంటారు. తాము నడిపించే వారితో తమ్మును తాము పంచుకొంటారు, ఎందువలనంటే వారు వీరికి అతి ప్రియముగా ఉంటారు. వారు పనులను సఫలం చేయడానికి, అవసరమైతే వారు రాత్రింబగళ్లు పనిచేస్తారు. వారు పవిత్రంగాను, యథార్థంగాను, నిందారహితంగాను, సంఘంకొరకు మాదిరి ఉంచడానికి ప్రవర్తిస్తారు. "తండ్రి తన బిడ్డల యెడల నడుచుకొను రీతిగా," నాయకత్వం కొరకు తమ్మును చూచేవారి యెడల ఎల్లప్పుడును దయగా నడుచుకొంటారు. దేవునికి అంగీకారంగా క్రైస్తవుల జీవితాలు ఉండేలా సహాయం చేయడమే నిజంగా పరిచర్య చేసే నాయకులు తమ గురిగా పెట్టుకొంటారు.

## మాదిరిచేత నడిపించడం

ఆరవది, సేవకులైన నాయకులు తమ మాదిరిచే నడిపించవలసినవారైయున్నారు. వెళ్లవలసిన మార్గాన్ని యితరులకు తెలపడం మాత్రమే కాదు, వారికి ముందుగా నడుచుటచేత, యేసువలె వారు మార్గాన్ని చూపుతారు (1 పేతురు 5:3 చూడు). చర్చి బిల్డింగు క్లీన్ చేయడం వలన తన చేతులు మురికి చేసికోలేనంత మంచివాడు, లేక "ప్రాముఖ్యమైన ప్రజలతో" గడుపుతూ, అవసరతలోనున్న వారికి సమయంలేనంత బిజీగా ఉండే వ్యక్తిని పెద్దగా పని చేయమని అడుగ కూడదు. అతడు సేవకుడైన నాయకుడు కాదు.

తాము చేయడానికి యిష్టపడనిది, వారు గతంలో చేయనిది, యిప్పుడు చేస్తూ ఉండని ఏ పనిని సంఘ నాయకులు సభ్యులను చేయమని చెప్పకూడదు! "ఆ కొండనుకొట్టు,

శత్రువుయొక్క మెషిన్‌గన్‌ను తీసికో! ఈ యాక్షన్ యొక్క మంచి వ్యూ దొరికే చోట నేను నిలిచి చూస్తాను" అనే ఆఫీసరును సైనికుడు వెంబడించవచ్చు. ఒక పాత సామెత యిక్కడ తగినట్టుగా తోస్తుంది: "నీవు ఎరుగని దానిని ఉపదేశింపలేవు: నీవు వెళ్లని చోటికి నడిపించలేవు."

## ముగింపు

మనం చెప్పినదానిలో ఎక్కువ భాగం యిలా సంక్షిప్తం చేయవచ్చునేమో:

సంఘములోని పరిచర్యచేసే నాయకులు ...

... పరిచర్య చేయించుకొనడానికి బదులు పరిచర్యచేస్తారు.

... ప్రధానత్వం, అధికారం, లేక గౌరవానికికాక, పరిచర్యచేసే అవకాశాలకొరకు వెదకుతారు.

... సంఘం వారి కొరకు ఉండదు; వారు తమ నాయకత్వపు పాత్రలలో సంఘం యొక్క క్షేమంకొరకు ఉంటారు.

... స్థానిక సంఘంలో వారు ఒక భాగమైయుంటారేగాని, దాని పైన కాదు.

... మందకంటే తమ విషయమై తక్కువ అక్కర కలిగియుంటారు.

... సంఘానికి ఏది మేలైనదో దాన్ని జరిగించడానికి ఉద్దేశము కలిగినవారై యుంటారు.

... తమ్మును వ్యయపరచుకొనడానికి యిష్టపడతారు – తమ్మును తాము అప్పగించుకొంటానికి – త్యాగం చేయడానికి – మరణంవరకైన సరే – తాము నడిపించేవారి మేలుకొరకు.

... నాయకత్వమంటే పనియని ఎరిగి, దాన్ని జరిగించడంలో సమయాన్ని ప్రయాసను వెచ్చించుతారు.

... నాయకత్వంకొరకు తమ వైపు చూచే వారిపట్ల సాధువులుగా నడుచుకొంటారు.

... చేయడంద్వారా, మాదిరిద్వారా, చెప్పడం ద్వారానే కాకుండ; వారు దేన్ని చేయనిష్టపడరో దాన్ని చేయుడని వారు తమ అనుచరులకు చెప్పరు.

దాసుని నాయకత్వం ఫలభరితమయ్యిందేనా? ఇష్టపూరితమైన సైనిక సిబ్బందియొక్క విలువను గూర్చి కొలిన్ పోవెల్, చయిర్‌మన్ ఆఫ్ ది జాయింట్ ఛీఫ్స్ ఆఫ్ స్టాఫ్‌ను కెన్ ఆడేల్ మన్ యిలా కోట్‌చేశాడు:

> గల్ఫ్ యొక్క బిల్డప్‌కు ముందు సహితం, Gen. Powell మన సైన్యాలు బాగా చేయగలవని సగర్వంగా చెప్పాడు. వారిని తీర్చి దిద్దడంలో అతనికి వింతైన దేదీలేదు: "ప్రారంభించడానికి నీకు క్వాలిటీ ప్రజలుండి; నీవు వారికి మంచి తర్ఫీదు యిచ్చినట్లయితే, ఆయుధాలకు నీవు వారికి స్పేర్ పార్ట్సు యిచ్చినట్లయితే, ఒక టీముగా వారిని కలిసి పని చేయించి నట్లయితే. వారిలో ప్రతి టీముకు NCO మరియు వారిని వారి కటుంబాలను లక్ష్యపెట్టే ఆఫీసర్ లీడర్‌ను వారికిచ్చినట్లయితే, అమెరికా ప్రజల పక్షంగా వారు పోరాడుతున్నట్టు వారు తలంచినట్లయితే; మరియు వారి మీద అమెరికా ప్రజలకు నమ్మకముందని వారు నమ్మినట్లయితే – అప్పుడు ఈ పిల్లలు నీ కొరకు ఏమైనా చేయగలరు"[2]

జనరల్ పోవెల్ కోట్‌లో మనం మార్పు చేసినట్లయితే, అది క్రైస్తవ పరిస్థితికి చాలా బాగా సరిపోతుంది: సంఘాన్ని నడిపించేవారు క్వాలిటీ ప్రజలను నడిపిస్తున్నట్లు భావించితే, సాధ్యమైన శ్రేష్ఠమైన తర్ఫీదు యిచ్చినట్లయితే, సేవకొరకు అవసరమైన పనిముట్లను సరఫరా చేసినట్లయితే, వారి కుటుంబాలను లక్ష్యపెట్టనట్లయితే, వారు దేనికొరకు పని చేస్తున్నారో ఆ కారణమందు నమ్మిక యుంచునట్లు క్రైస్తవులను నడిపించినట్లయితే, క్రీస్తు నిమిత్తం స్థానిక సంఘాలు ఏమి చేయడానికైనా యిష్టపడతాయి.

"పఠించడమంటే, విషయాన్ని సేకరించడం; ధ్యానించడమంటే దాన్ని అన్ని కోణాల్లో నుండి దృష్టించి మన జీవితాలకు వర్తింపజేసికొనడం. పఠనం ముగింపుకు; ధ్యానము ఒప్పింపబడడానికి త్రోవ తీస్తాయి. సేవ చేయడానికి మనం పఠిస్తాం; జీవించడానికి మనం ధ్యానిస్తాం. పఠనం మనోవృద్ధిని మాత్రమే కలిగిస్తుంది, కాని ధ్యానము అంతరంగ పురుషుని పెంపార చేస్తుంది" అని ఎవరో ఒకరన్నారు.

సూచనలు

[1]"పెద్దలు ఎలా నడిపించాలి" అని గత పాఠంలో చెప్పబడింది పరిచర్యచేసే నాయకుని గూర్చి అర్థం చేసికొనడానికి సహాయపడుతుంది. [2]"Volunteer Forces Strengthen U.S.," *The Tennessean*, Feb. 5, 1991, 7A.